స్కెచ్

# ముక్కుకు సూటిగా

శ్రీ తంత్రవహి వెంకట్రావ్

“అయ్యా దయచేసి వినండి. మద్రాసు హౌరా మెయిలు ఏభై ఎనిమిది నిముషాలు లేటు.” తియ్యని కంఠం మైకులోంచి, వినిపించింది. కంఠం అంత తియ్యగా వున్నా విషయం వినేసరికి వంటినిండా జర్రులు ప్రాకినట్లయింది.

పేరు మెయిలైనా టైముకి వచ్చినరోజు ఒక్కటి లేదు. లేటుగా రావడం దానికే అలవాటైపోయి వుంటుంది. ఏభై ఎనిమిది నిముషాలంటే సామాన్య కాలమా? ఏభై ఎనిమిది ఇంటూ 60 సెకండులు. అంటే అరడజను పెట్టెల సిగిరెట్లు పూర్తి కావడానికి తగిన వ్యవధి వుంది. అందుకని ట్రెయినుమీది కోపం అంతా ఒక్కొక్క సిగరెట్టుమీద చూపిస్తూ పని చేసి పారేస్తూ ప్రొద్దుట నుంచి లెక్క చెయ్యకుండా ప్లాటుఫారం బెంచీమీద కూర్చున్నా.

కర్నూలు వైపునుంచి ట్రెయిను కిటకిటా ప్రాకుతూవచ్చి ప్లాటుఫారంలో ఆగింది. నా ప్రక్క నిప్పటివరకూ కునికిపాట్లు పడుతూ కూర్చున్న పెద్దమనిషి హఠాత్తుగా లేచి ట్రెయిను దగ్గరకు పరుగెత్తాడు. ఒక్కసారిగా ప్లాటుఫారం అంతా జనంతో నిండిపోయింది. ఈ రద్దీ భరించలేక పైన కప్పిన బంగళా పెంకులు లెక్కపెడుతూ కూర్చున్నా.

“ఏంరోయి ఇక్కడ కూర్చున్నావు?” అన్న కంఠం దగ్గరగావచ్చి వినిపించింది. కంఠం పరిచయమైనది. అందుకే అటు తిరిగి చూశా. ఎదురుగా శంకరం నుంచుని వున్నాడు. మాసిన గడ్డం, లోతుగాపోయిన కళ్ళు, అంతా ఆరునెల్లు జైల్లోవుండి ఆ రోజే విడుదలైన ఖైదీలా వున్నాడు. శంకరాన్ని ఆ స్థితిలో చూస్తే ఆశ్చర్యమేసింది. అసలు శంకరం నవ్వుగా వున్నా, కండలు తిరిగి, బలంగా, చురుగ్గా వుండేవాడు. అతనిలాగే అతని భావాలు కూడా చాలా బలంగా, సూటిగా వుండేవి. ఒకనికి యెప్పుడు తల వంచేవాడు కాడు. అందుకే ఫస్టుక్లాసు రావలసింది. ప్రొఫెసరుగారి దయవల్ల సెకండు క్లాసులో ప్యాసయ్యాడు. దానికేమీ విచారించలేదు. ఎన్నడూ ఏ విషయానికీ అతనిలో దిగులన్నది చూడలేదు. అటువంటిది ఈ నిరసావతారంలో శంకరాన్ని చూస్తూంటే నాకే ఆశ్చర్యమేసింది.

“ఏంరా భాయి! ఇక్కడ తైనాయించేవు!” అని మళ్ళీ ప్రశ్నించాడు శంకరం తెల్లబోయి వాని మొగంవైపు అలా చూస్తూ కూర్చున్న నన్ను కదుపుతూ.

“ఏముంది విశాఖ వెళ్ళాలి. మెయిలు గంట లేటు. అందుకని యింత పొడుగు సెకనులు ఎవరూ ఎత్తుకపోకుండా కాపలా కాస్తున్నాను” అన్నా నవ్వుతూ

“సెకనులే కాదురా! చాలావాటిని కాపలా కాసుకోవాల్సి వుంది. ఒక్కొక్కసారి మనలని మనం కాసుకోకపోతే వచ్చే ప్రమాదం అంతా యింతా గాదు” అంటూ వచ్చి నా ప్రక్కని కూర్చున్నాడు రైలునంచి ప్రక్కకొరిగి.

“ఏమిటిరోయి! అమాంతంగా వేదాంతంలో పడ్డావ్” అన్నా నవ్వుతూ

“వేదాంతం కాదు కాని మన వృత్తాంతమే!” అని మూలుగుకున్నాడు

“ఏమిటి?” అన్నా అర్థంకాక.

“ముక్కుకు సూటిగా వెళితే ఏమవుతుందిరా?” అన్నాడు సూటిగా నా కళ్ళల్లోకి చూస్తూ జాగ్రఫీ మేష్టారులా.

“భూమి గుండ్రంగా వుంది కనక బయలుదేరినచోటికే వస్తాము” అన్నా నాకున్న విజ్ఞానాన్ని అంతా ఉపయోగించి.

“అది చెప్పినవాడికి బుద్ధిలేదురా!” అన్నాడు ఒక్కసారిగా. ఆ మాటతో నోరు మూసుకొని, అందే నాలుక కరుచుకుంటూ పై పెదిమ పైన, క్రింద పెదిమ క్రింద అలా వుండగా అలానే వుండిపోయా

“అల్లా తెల్లబోతా వెందుకురా!” అన్నాడు మళ్ళీ ప్రళయం సంభవించనున్నట్టు.


“అంటే?” అన్నా

“ముక్కుకి సూటిగాపోతే దారిలో ఏ కొండైనా తగిలి ముందుకుపోక ఆగిపోవచ్చునూ, లేకపోతే దారిలో ఏ శంకరగిరి మాన్యాలలో అగ్గి తగిలితే అందులో చిక్కుకుపోవాల్సి వస్తుంది. ముక్కుకి సూటిగా పోతే బయలుదేరిన చోటికి రావడం నాస్తి కల్ల” అన్నాడు

“ఈ వేదాంతం నాకేం అర్థం కావటం లేదు” అన్నా,

“ఇది వేదాంతం కాదురా భాయి, నిజ వృత్తాంతం, జీవితమార్గమును చూడు. నేను ముక్కుకి సూటిగానే ప్రయాణం చేశాను. వెళ్ళి వెళ్ళి శంకరగిరి మాన్యాల్లోపడ్డా.”



## నిజమైన గడియారం, విలువైన వస్తువులు రు 12/-లకే



మా పద్ధ స్విస్ తయారీ, దృఢమైన మెషినరీ, టైం సరిగా చూపే 3 సం. గ్యారంటీ గల ఒక రిస్టువాచి రు 12/-లకుగాని, ఒక పాకెట్టు వాచి రు 12/-లకు గాని కొంటే, వాటితో దిగువ వస్తువులు ఉచితంగా పంపబడును: 1 పాకెట్ టార్చిలైటు, 1 గోల్డు క్లిప్ ఫౌంటెన్ కలము, 1 సిగరెట్ లైటరు, 1 సన్ గాగిల్సు స్పెక్టకిల్సు. ఆర్డరుతో రు 4/- ముందుగా పంపాలి. అడ్వాన్సు లేకుండ ఆర్డరు అంగీకరించబడదు. మీకు నచ్చకపోతే డబ్బు వాపసు. జాబులు యింగ్లీషులో వ్రాయాలి. స్టాకు మితంగావున్నది. త్వరగా వ్రాయండి.

**BRITANIA WATCH CO.,**

103, Hari Ghosh Street, CALCUTTA-6.



ఎదురుగా శంకరం నుంచుని ఉన్నాడు

"ఏమిటిరా నీ వంటూన్నది" అన్నా అయోమయంగా ఏమీ అర్థంకాక.

"ఏముంది నన్ను చూస్తే తెలీటంలేదా! ఇప్పుడా మన్యాలలోంచి వూడిపడడం ఎలాగా అని ప్రక్కదారులు వెతుకుతున్నాం అంటే మనం వెనక్కి నడవాలన్న మాట ఈమాత్రం పాడు బుద్ధి అప్పుడు బుర్రకి తట్టి వుంటే యింత రభస లేకపోయేది" అన్నాడు నిట్టూరుస్తూ.

"ఏమిటిరా! నువ్వు రాజమండ్రిలో కదా వుద్యోగం చేస్తున్నది. శంకరగిరి మన్యాలంటా వేమిటి?" అన్నా.

"అదేరా రాజమహేంద్రం నుండి శంకరం తిన్నగా శంకరగిరి మన్యాలు పట్టాల్సి వచ్చింది" అన్నాడు

"ఇంతకీ అసలు కథ ఏమిటి" అన్నా.

"చెప్తా విను మిష్టర్ బి శంకరం ఎమ్ ఎస్ సి. సెకండు క్లాసు రాజమండ్రిలో యు డి సి గా చేరడంవరకూ కథా వృత్తాంతం నీ కెరిగినదే! వుత్తరోదంతం వినిపిస్తా శంకరం వుద్యోగంలో చేరిన వెలరోజులలోనే ఆయనో పెద్దమనిషిని కలుసుకోవడం తటస్థించింది—సిల్కు పంచె బిళ్ళగోచిపెట్టి కట్టి, కాళ్ళదాకా వ్రేలాడుతూన్న పొడుగుపాటి లాల్చి చేతిలో కర్ర, తోలుసంచీ—సర్వలక్షణాలతోను విరాజిల్లుతూన్న ఆ పెద్దమనిషి తిన్నగా శంకరం స్వగృహానికి వేంచేశారు. ఆయన్ను చూచి శంకరం ఏ జిలాబోర్డు ప్రెసిడెంటో అనుకున్నాడు కాని తర్వాత తెలిసింది ఆయన యెవరో పలుకుబడి గల వ్యక్తికి యేదో బంధువు అవుతాడని ఆ విషయం అప్పుడే తెలిస్తే బుద్ధి యింత గడ్డితినేది కాదు" అన్నాడు శంకరం.

"ఆపు చేశావేం! యింతకీ అసలు కథ జరగనియ్యి" అన్నా.

"కథ కేముందిరా, ఆయన తిన్నగావచ్చి కూర్చోమనకుండానే యింట్లో కుర్చీలో కూర్చున్నాడు, ఇంకేం చేసేది. మాట్లాడక తప్పింది కాదు ఎవరండి మీరు?" అన్నా.

నా ప్రశ్నకి సమాధానం రాలేదుగాని.

"ఏం నాయనా! నువ్వు వుద్యోగానికి కొత్తలా వుంది" అన్నాడు.

"అవునండి" అన్నా.

"నువ్వు బుద్ధిమంతుడిలాగే కనిపిస్తున్నావు. చూశావు నీకు ముందు సీటులో వుండే ముసలి పంతులు మహా బుద్ధిమంతుడు. అందుకే మూడు సంవత్సరాలు పెద్ద గుమాస్తా సర్వీసు వుందో లేదో యిట్టే ఆఫీసరై కూర్చున్నాడు." అని ఆరంభించా డాయన

"అవునండి" అన్నా అయనన్న ఆ ముసలి గుమాస్తాగారిని నే చూడలేదుగాని, నాకు ముందు యీ సీటులో వున్నాయన ఆఫీసరుగా ప్రొమోటయ్యాడని మాత్రం తెలుసు

"అదే! చూశారూ నాటు యిరవైనాలుగో నంబరు ఫైలుంది." అన్నాడాయన.

"వుంది" అన్నా అర్థంకాక.

"అదే! మీకే తెలిసే వుంటుంది. ఆ కంట్రాకు చూస్తున్నది నేనే లెండి." అన్నాడు.

"మంచిది" అన్నా.

"అది ఒక్కసారి చూడండి అక్కడ 96 అని వుంది, దాన్ని మాట తొంభైయారు

(మిగతా 62 వ పేజీలో)